


**మే , జూన్ మాసంలో**

వేప చెట్టు కాయలు పండ్లు రాలి పోవాలి.

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -135 శుక్రవారం 8 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్

**బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి**

**రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం**

**బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు**

**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ,ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో మిగతా2లో...

# రాజీ పడే ప్రసక్తే లేదు..

## ట్రంప్‌కు ప్రధాని మోడీ కౌంటర్



**న్యూఢిల్లీ,ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలపై ప్రధాని మోడీ స్పందించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని, భారత్ రాజీ పడే ప్రసక్తే లేదని మోడీ కౌంటర్ ఇచ్చారు. రష్యా ముడి చమురు కొనుగోలు చేస్తుండటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై రెండుసార్లు అదనంగా 25 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే.

మిగతా2లో...

## నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

**- మూడు రాష్ట్రాల్లో ఇడి సోదాలు**




**న్యూఢిల్లీ,ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** రూ. 750 కోట్ల విలువైన 'నకిలీ' జీఎస్‌టి ఇన్వా యిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం మిగతా2లో...

# బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

**జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు**

**మరోమారు ఇసి తీరుపై రాహుల్ విమర్శలు**



**న్యూఢిల్లీ,ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు. అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. మిగతా2లో...



# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

**భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం**

**అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్, ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, మిగతా2లో...

# ఆర్టీసీలో ఉద్యోగాల పేరుతో ఎర

## - బ్రోకర్లతో జాగ్రత్త అంటూ సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్ ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** టీజీఎస్ ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉద్యోగాలు పైరవీలతో రావని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు- ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుందన్నారు. ఈ నియామక పక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. అడ్డదారుల్లో ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోందని పేర్కొన్నారు.





# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

**చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ**

**పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు

# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

**అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తాం**

**కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు**

**మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారు**

**పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం**

**తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి**



**హైదరాబాద్ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ఎలాన్‌ను ప్రవేశపెట్టాలి.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

**• ఎన్‌డిఎ పక్షాల భేటీలో చర్చ • నిర్ణయం మోడీ,నడ్డాలకు అప్పగింత**



**న్యూఢిల్లీ,ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మిగతా2లో...

## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

2లో

# రాజీ పడే ప్రసక్తే లేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఈక్రమంలో గురువారం ఢిల్లీలో జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ.. "మాకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం. భారత్ ఎప్పుడూ రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడదు. సుంకాల పెంపుతో నష్టం జరుగుతుందని నాకు తెలుసు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను. దేశంలోని రైతులు, మత్స్యకారుల కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొంటాం" అని అన్నారు.

# నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

(మొదటి పేజీ తరువాయి)

కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

# బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి.

# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్‌ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ-, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు- రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్‌ఎంసీతో పాటు- పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు- ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ-లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కునేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.


# ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ-డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల పక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు- కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ- చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు- తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు-ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు- ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.

# ఫామ్‌హౌజ్‌లో ఉండడమే ఓ జైలు

● కెసిఆర్ అరెస్ట్‌పై రేవంత్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** కేసీఆర్ అరెస్ట్ వార్తలపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే కేసీఆర్ అరెస్ట్ ఊహాగానాలకు తెరదించారు. కేసీఆర్ స్వీయ నియంత్రణలో బందీ అయ్యారని.. కొత్తగా ఆయన్ని జైల్లో పెట్టాల్సి అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. చర్లపల్లి జైలుకు ఫామ్‌హౌస్‌కు పెద్ద తేడా లేదన్నారు. ఫామ్‌హౌస్‌లో పర్యవేక్షణ ఉంటుంది. జైల్లో పహారా ఉంటుందని చెప్పారు. ఆయన ఓ రకంగా జైల్లో ఉన్నట్లేనని అన్నారు. ప్రజలతో సంబంధాలు లేకుండా కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితంకావడంతో జైలులాంటి జీవితానికి అలవాటుపడ్డారని అన్నారు. కేసీఆర్‌ను ప్రజలు ఓడించడమే పెద్ద శిక్ష అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులతో కలిసి సీఎం మీడియాతో మాట్లాడుతూ

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)

తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్‌ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీలకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్‌ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెళ్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్‌ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు-వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు-చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఒఐ÷ ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

**కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం**

**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**

**న్యూఢిల్లీ,ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు



అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

# నేడే మారెమ్మ తల్లి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం



**కల్లూరు/అగస్ట్7(జర్నలిస్ట్ వార్త):** పట్టణ పరిధిలో ఎన్ఎస్పీ మారెమ్మ తల్లి ఆలయంలో గురువారం వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. నేడు శ్రావణ మాస వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించనున్నాట్లు అధికారులు తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆలయ వ్యవస్థాపకులు మాచర్ల నాగమల్లేశ్వరరావు, మాణిక్యమ్మ దంపతులు కోరారు. ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, లక్ష్మీ అష్టోత్తర కుంకుమార్చన, మంగళహారతి వంటి పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

# ఢిల్లీలో బిసి ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**బయ్యారం/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** బిసి రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఢిల్లీ జంతర్ మంతర్ లో ధర్నా చేపట్టింది.ధర్నాలో భాగంగా మూడో రోజు బిసిల 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతి కి వినతిపత్రం అందించేందుకు ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,సోసైటీ మూల మధుకర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్,మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్నీ బీసీ సామాజిక వర్గాల భవిష్యత్ కొరకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని,ఈ బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతిని కోరుతున్నమన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లును అమోదించే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ అంశాన్ని బిజెపి పట్టించుకోవడం లేదని బీసీ రిజర్వేషన్లకు బిజెపి పార్టీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతుందని కోరం కనకయ్య అన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసమే పొలం బాట




**రాయపర్తి/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే పొలంబాట కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని టెక్నికల్ డిఇ ఆనందం, ఆపరేషన్ డి బిక్షపతి అన్నారు. గురువారం మండలంలోని పెరికేడు గ్రామంలో రైతులతో కలిసి పొలంబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన సర్వీస్ వైర్ వాడాలని,విద్యుత్ మోటార్ల వద్ద కెపాసిటర్లు నాణ్యమైన విద్యుత్ అందడంతో పాటు మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా ఉంటుందని అన్నారు. రైతులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.లూజ్ లైన్‌లో 3 మిడిల్ పోల్స్, సిఐ ఎర్త్ పైపులు ఏర్పాటు జరిగిందని అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో ఏడిఈ నటరాజ్, ఏఈ రవళి, సబ్ ఇంజనీర్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట మ్యాచ్ ను ప్రారంభించిన పసుమర్తి





**కల్లూరు/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** పట్టణ పరిధి గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ స్కూల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లా టోర్నమెంట్ మూడవ రోజు కొత్తగూడెం,ఖమ్మం జట్ల మధ్య జరుగుతున్నటువంటి మ్యాచ్ కు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు. విచ్చేసి మ్యాచ్ కు ముందు ఇరుజట్ల క్రీడాకారులకు ఆల్ ద బెస్ట్ తెలిపి టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఈటి వీర రాఘవయ్య, ఇరుజట్ల కోచులు,మ్యాచ్ రిఫరీ గౌతంరెడ్డి, రాహేల్, ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి






**తల్లాడ/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** తల్లి పాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అంగన్వాడి ప్రాజెక్టు అధికారి సి డి పి ఓ నిర్మల జ్యోతి అన్నారు. గురువారం మండల పరిధి అన్నారుగూడెం సెక్టర్ లెవెల్ లో మల్లవరం గ్రామ పంచాయతీ రైతు వేదికలో లో అంగన్వాడి ప్రాజెక్టు అధికారి సి డి పి ఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని,కాన్పు జరిగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా బిడ్డకు పాలు పట్టించాలని తెలిపారు.ఈ ముర్రుపాలు తాగటం వలన బిడ్డకు వ్యాధిని నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని తెలియచేసారు.తల్లులకు బాలింతలకు గర్భిణీలకు అక్షరాభ్యాసం శ్రీమంతాలు తల్లిపాలు బిడ్డలకు ఆరు నెలలు పాటు ఇవ్వాలి చిన్నపిల్లల తో పాటు తల్లులకు సరైన సమయంలో టీకా లు తీసుకోవాలని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, పంచాయతీ సిద్దికే మియా, సూపర్వైజర్ సత్యవతి, తల్లాడ సర్కిల్ సూపర్వైజర్ రోజా కుమారి, అంగన్వాడి టీచర్స్, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు బాలింతలు గర్భిణీ స్త్రీలు, గ్రామం ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం

**మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు**

**బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్ల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు**





**హనుమకొండబ్యూరో ఆగస్టు7 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ బాలసముద్రం లోని రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నామని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ ల వారీగా తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్ సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఝాన్సీరాజేందర్ రెడ్డి

**రాయపర్తి/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త)**
:మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోతి కళ్యాణ్ కుమారుని 21 డే వేడుకలో గురువారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి,రాజా రామ్మోహన్ రెడ్డి లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,కాంచనపల్లి వనజ రాణి,మచ్చ రమేష్, ఉల్లెంగుల యాదగిరి,ఎండీ అఫ్రోజ్,ఇళ్ళందుల భగవాన్,చేవ్వ కాశీనాదం,ఎండీ మహమూద్,గుగులోత్ యాకుబ్, గారే బిక్షపతి,గజవెల్లి శేఖర్,కందుకూరి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్





**నర్సంపేట/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని రామాలయం పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి విద్యార్థులకు, పాఠశాల విద్యార్థులకు, రక్షాబంధన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు జ్యోతి బెహన్ ,నర్సంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ మధురిమ హాజరై మాట్లాడుతూ సోదర సోదరీ భావాలను పెంపొందించే ఈ రక్షాబంధన్ కార్యక్రమం పిల్లలతో నిర్వహించుకోవడం చాలా ఆనందదాయకమని, ప్రేమ, స్నేహం, సౌభ్రాతృత్వం పెంపొందించుకోవాలని, సమాజంలో ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని, శాంతియుత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు సీడీపీఓ మధురిమ , బ్రహ్మ కుమారీస్ నుండి వీరలింగం , సుభద్ర , ఐ సి డి ఎస్ నర్సంపేట సూపర్ వైజర్ రమ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఉపాధ్యాయులు రవీందర్,వెంకటేశ్వర్లు,పద్మ, స్థానిక అంగన్వాడి టీచర్ నల్లభారతి, ఎండీ గౌసియా, ఆయా సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలకు అమ్మ మేకల పద్మ





**ఖమ్మం బ్యూరో/ ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో వీధి కుక్కల అమ్మ పద్మ మాట్లాడుతూ
సుమారు 13 ఏళ్లుగా(2012) నుండి శునకాలకు సేవలందిస్తున్న కన్నతల్లిలా పెంచు పోషిస్తున్న మేకల పద్మ ఇందుకోసం జిల్లా కేంద్రంలోని మధుర నగరంలో రెండు ఎకరాల కాళీ స్థలాన్ని అద్దెకు తీసుకొని నెలకు 60 వేల రూపాయలు చెల్లిస్తున్నారు అరకరంలో షెడ్డు నిర్మించి చుట్టూ ఫెన్సింగ్ వేయించారు 138 శునకాలను పెంచుతున్నారు అనారోగ్యంతో తిరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో గాయపడిన కుక్కలను అక్కున చేర్చుకుంటున్నారు తన ఇద్దరు కుమారులు కుమార్తెలు పంపించే డబ్బుతో పాటు దాతలు సమకూర్చే ధనను పోషక ఆహారాన్ని వినియోగిస్తున్నానని మేకల పద్మ జర్నలిస్టు వార్త కు తెలిపారు శునకాలపై ప్రేమతో 2021, లో టీచర్ ఉద్యోగాన్ని వదులుకున్నారని తెలిపారు మూగజీవాలకు సేవలందిస్తున్న ఆమె వివిధ స్వచ్ఛత సంస్థల నుండి జాతీయ రాష్ట్ర జిల్లాస్థాయి పురస్కారాలు అందుకున్నారు

# తక్కళ్ళపెల్లి వనదేవత అంతిమ యాత్రలో బి జె పి నాయకులు






**వర్ధన్నపేట/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన తక్కళ్ళపెల్లి వనదేవత బుధవారం రాత్రి మృతి చెందాగ గురువారం ఆమె అంతిమ సంస్కారాలలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, వీరితోపాటు స్థానిక మాజీ సర్పంచ్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, బిజెపి జిల్లా నాయకులు మాదాసు రాజు , ఇవ్వమోర్చ మండల అధ్యక్షులు పెందుట మహంత్ ఇతరులు పాల్గొన్నారు.

# అర్హులకు కొత్త పెన్షన్లు ఎప్పుడు..?

## -సదరం ఉన్నా ఉపయోగం లేదు...?

## -పెన్షన్ల కోసం వికలాంగులు,వృద్ధుల నిరీక్షణ.



**బయ్యారం/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** మండలంలో కొత్త పెన్షన్ల కోసం అర్హులకు ఎదురు చూపులు తప్పడం లేదని కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టోలో రూ.రెండు వేలు నెలవారీ పింఛన్ తీసుకుంటున్న వారికి రూ.నాలుగు వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.ఆరు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18నెలలు దాటినా కొత్త పెన్షన్ అమలు చెయ్యడం లేదని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెన్షన్ దరఖాస్తులు కుప్పలు, తెప్పలుగా పేరుకుపోయినట్లు తెలుస్తుందన్నారు.గత ఐదేళ్లుగా కొత్త పెన్షన్ శాంక్షన్ లేకపోవడంతో వేల సంఖ్యలో అర్హులు కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.జిల్లాలో ఇప్పటికే వైద్య శాఖ అధికారులు పదుల సంఖ్యలో సదరం క్యాంపులు నిర్వహించి,అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేశారని,సదరం సర్టిఫికెట్ ఉన్నా కొత్త పెన్షన్ అమలు కాకపోవడంతో దివ్యాంగులు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు.అక్కడి సూర్యుడు ఇక్కడ పొడిచినా పెన్షన్ పెంచి ఇస్తామని ప్రకటించడంలో అర్హులైన వారిలో ఆశలు రేపాయి. కానీ అధికారంలోకి వచ్చి 18నెలలు దాటినా పెన్షన్ పెంచలేదు.వృద్ధులు, ఒంటరివాళ్లు, దివ్యాంగులు, కల్లు గీత కార్మికులు, బోదకాలు ఉన్నవారు, డయాలసిస్ పేషంట్స్, బీడీ కార్మికులు, సింగిల్ ఉమెన్స్, హెచ్ఐవి పేషెంట్స్ తదితరులు కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూపులు తప్పడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హత కలిగిన వారందరికీ కొత్త పెన్షన్లను మంజూరు చెయ్యాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మే , జూన్ మాసంలో

# వేప చెట్టు కాయలు పండ్లు రాలి పోవాలి.

**సీజనల్ కాలంలో పెను మార్పులేనా..! -ఆగస్టు మాసములో వేప చెట్లకు వేపకాయల దర్శనం..!**

**వింత కాలం..విపరీత బుద్దులు..! - ప్రకృతిలో మార్పులకు నిదర్శనమా..!**



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** వాతావరణం లో మార్పులు మొదలయ్యాయా ఏమిటి వింతకాలం ఏమిటి ఈ విపరీత విపరీత బుద్ధి అన్నట్లుగా, కాలం మారుతున్నట్లు సంకేతాలు వకనపడుతున్నాయి. వివరాల్లోకి వెళితే ఏప్రిల్ మీ మాసంలో గ్రీష్మ రుతువు ఆరంభం దశలో వేప చెట్టు పూత పూసి ఉగాది పండుగ నూతన సంవత్సరం వస్తుంది నూతన సంవత్సర సందర్భంగా చింత పులుసులో వేప పూతతో, బెల్లం, మిరియాలు, మామిడికాయలు ముక్కలుగా చేసి ఉగాది పచ్చడిని ఆస్వాదించుతాం వేప చెట్టు జూన్ జూలై మాసం నాటికి పండ్లు పండి నేల రాలిపోతాయి కానీ ఆగస్టు మాసం వచ్చినా కానీ వేపకాయలు పచ్చిగానే ఉండి దొరకు పండుకు రాలేదు. ఆగస్టు మాసంలో పచ్చి కాయలు రాలిపోవడం చూసి పలువురు ఏమిటి ఈ వింత అని ఆశ్చర్యంగా గ్రామ పెద్దలు చర్చించుకుంటున్నారు వేపకాయలు పండ్లు పండి రాలిపోయిన తర్వాత వాటిని సేకరించి పిండిగా చేసి దానిని పంట పొలాలలో ఎరువుగా వాడుకుంటారు రైతులు కానీ నేడు పచ్చికాయలతోనే వేప చెట్ల కింద రాలి పోవడం చూసి, ఏమిటి వింత అని గ్రామ పెద్దలు పలువురు చర్చించుకుంటున్నారు. కాలంలో మార్పులకు ఇదో నిదర్శనమా అనే సంకేతాలు వినబడుతున్నాయి ప్రకృతిలో పెను మార్పులు అప్పుడప్పుడు జరుగుతుంటాయి. ఇది అదేనేమోనని,జనం అంటున్నారు.రాబోవు రోజుల్లో ప్రకృతిలో ఏమేమి వింతలు చూడాలో,మండు వేసవిలో వర్షాలు రావడం, వర్షాలు వచ్చే సీజన్లో



ఎండలు రావడం ప్రకృతిలో ఎండ తీవ్రతకు జీవవైవిద్యంలో మార్పులు సంభవించే అవకాశాలు ఇంకా ఎక్కువ దూరంలో లేవని తెలుస్తుంది. ఏది ఏమైనా వర్షాకాలంలో వేపకాయలు ఉండటం చూసి జనం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# లక్ష్య సాధనకు విద్యే ఆయుధం

**హ్యూమన్ రైట్స్ సొసైటీ**





**కల్లూరు/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బహుజన అభ్యుదయ సేవా సమితి మరియు అనుబంధ సంస్థ అయిన హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ నేషనల్ మహిళా అధ్యక్షురాలు ఆదూరి మణి అధ్యక్షతన మానవ హక్కులు- చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం గురువారం మాట్లాడుతూ మానవ హక్కులలో పొందుపర్చిన ఆర్టికల్ 26 ప్రకారం విద్యా హక్కు చట్టం -2009 వచ్చిందని, ఈ చట్టం ద్వారా 6 నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్య అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సకల సదుపాయాలను కల్పిస్తుందని, ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకొని మీ లక్ష్య సాధనకు విద్యను ఆయుధం గా మలచుకోవాలని విద్యార్థులకు సూచించారు. లక్ష్యాలను సాధించే క్రమంలో చెడు అలవాట్లను వదిలివేసి, మంచి అలవాట్లను అలవార్చుకోవాలని కోరారు. చదువుపై ప్రభావం చూపే సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ జాతీయ అధ్యక్షులు, లీగల్ అడ్వైజర్ ఐ. మహేంద్రనాధ్ మాట్లాడుతూ బాల కార్మిక చట్టం గూర్చి తెలియజేస్తూ 18 సంవత్సరాల లోపు పిల్లలంతా బడిలోనే ఉండాలని, పనిలో ఉండకూడదని అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ అయిలూరి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల వెంకటేశ్వరావులు బాలల హక్కులు, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మొదలగు వాటిపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి పల్లెపాము డేనియల్, హై స్కూల్ ఉపాధ్యాయులు వసంత, అనిత, సత్యం, ఆఫ్జాల్ జాన్, సావిత్రి, అనిత, తులసి, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.బత్తులపల్లి హై స్కూల్ లో హ్యూమన్ రైట్స్ సొసైటీ సదస్సుసాయంత్రం 3 గంటలకు బత్తులపల్లి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు బాలల హక్కులు - చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ యన్. మధు మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# విధి లైట్ల ఏర్పాటు






**రాయపర్తి/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలోని ఎస్సి కాలనీ ప్రజలు కరెంట్ స్తంబాలు విధి లైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని తెలుపగా గురువారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కరెంటు స్తంబాలు వేయించి విధి లైట్ లను అమర్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు.సేవ చేయడంలో నిజమైన సంతృప్తి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనరాయణ,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఐత రాంచందర్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి,గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,గబ్బేట యాకయ్య, సదా శ్రీనివాస్, గూడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రాము, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, ఐత రాజు, పెద్దగోని జీవన్, బల్లెం యాదగిరి, ఉబ్బని మధు,చందు లక్ష్మన్, ప్రవీణ్,గూబ ఎల్లయ్య, పోతుల కొమురుమాళ్ళు, పొన్నం కుమార్, ఇంతలా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో అడవిని తలపిస్తున్న ఖాళీ ప్రదేశాలు



**సత్తుపల్లి/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం లో పలు వీధులలో ఉన్న ఖాళీ ప్రదేశాలు లో పెరిగిన మొక్కలు ఆడవు లను తలపిస్తున్నాయి. ఇవి వన మహోత్సవం లో నాటిన మొక్కలు వల్ల పెరిగిన వనాలు కాదు.. ఖాళీ ప్లాట్లు లలో యజమానులు కొన్నేళ్లుగా నిర్లక్ష్యంగా వదిలివేయడం వలన పెరిగిన పిచ్చి మొక్కలు. ఇవి ఏపుగా పెరగడం తో పాటు పందులకు,దోమలకు, విష సర్పాలకు, కీటకాలకు నిలయంగా మారాయి అని స్థానికులు చెబుతున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుభ్రం చేపించాలని ప్రజలు కోరుతున్నారు. ఇవి ఇలానే ఉంటే దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పందులు వీటి మధ్యలో ఉంటూ పిల్లలు కనడం వలన ఒక్కోసారి దారివెంట వెళ్లేవారు మీదకు రావడం జరుగుతుంది. విపరీతంగా పెరిగిన వీధి కుక్కలు కు ఆవాసం మారి ప్రజల, పిల్లల మీదకు వచ్చి కరవడం నిత్యకృత్యంగా మారింది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు వీటికి తోడు పట్టణం మొత్తం విస్తరించిన కోతుల దాడులు చెప్పనవసరమే లేదు.





ఇకనైనా మున్సిపల్ అధికారులు వీటి మీద దృష్టి పెట్టి ఖాళీ ప్లాట్లు యజమానులకు నోటీసు లు ఇచ్చి శుభ్రం చేపించవలసింది , పందుల యజమానులు కు నోటీసు లు ఇవ్వాలని, కోతుల బెడద నుంచి రక్షించాలని, వీధికుక్కలని నియంత్రణ పద్ధతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు స్కూల్ డైరీలు వితరణ



**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 7ధర్మసాగర్ (జర్నలిస్ట్ వార్త)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తమ రోజువారి విద్యా విషయక అంశాలు గుణాత్మకంగా నిర్వహించుకునేందుకు దైనందిని పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు పద్మజ గురువారం వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులు సురేష్, పద్మజ ,రామకృష్ణ లు రోజువారీగా విద్యార్థులు తమ పాఠశాల డైరీ ని ఎలా ఉపయోగించాలో స్టూడెంట్ ప్రొఫైల్, లీవ్ రికార్డ్ ,స్కూల్ సర్కులర్లు, ఫార్మేటివ్ అసెస్మెంట్, సమ్మె టు అసెస్మెంట్, టైం టేబుల్ రోజువారి ఇంటి పనులు, ప్రాజెక్టు ఆధారిత పనులు తదితర పాఠ్యాంశ అంశాలు విద్యార్థులు డైరీలో ఎలా పొందుపరచాలో వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి.



**బయ్యారం/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని 28 బూతులకుగాను మండల ఉపాధ్యక్షురాలు నద్దునూరి మంగమ్మ, 29 బూతులో ఓబిసి మండల అధ్యక్షులు కురియాల చంద్రయ్య మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.గ్రామాలలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడుతో కలిసి డోర్ స్టిక్కర్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల బిజెపి అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి,మహిళా సాధికారిత, రైతుల సంక్షేమం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులను వారికి ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి సొంత గృహాలు ఏర్పాటు చేయాలి

**-పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్**

**ఈ మేరకు పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డిఓ ఉషరాణి కి వినతి.**



**నర్సంపేట/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేటలో రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న వారికి సరిపడా సంక్షేమ వసతిగృహాలను మాత్రం ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులకు సరిపడా బీ.సీ,ఎస్సీ,ఎస్టీ హాస్టల్స్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో ఉషారాణి కి గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా.పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ. నర్సంపేట సంక్షేమ హాస్టల్లో రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని వారికి సరిపడా సంక్షేమ వసతిగృహాలు లేవని ఉన్న హాస్టలు సొంత భవనాలుగా లేకపోవడం దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు సరిపడా బీ.సీ,ఎస్సీ,ఎస్టీ వసతిగృహాల్లో సరియైన వసతులు,సౌకర్యం లేవని,విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతి గృహాలు లేకపోవడం వల్ల ఎంతోమంది విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో ఫీజులు కట్టలేక చదువులను మానేస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని హాస్టల్లో సీట్ల సంఖ్యను పెంచాలని,విద్యార్థులకు సరిపడా బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నర్సంపేటలో నూతన ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర, బాలికల కళాశాల హాస్టల్స్ (ఎస్ఎంహెచ్) ను ఏర్పాటు చేయాలని తదనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా వార్డెన్లు రెగ్యులర్ మెనూ ప్రకారం భోజనం అందించేలా చూడాలి అనువారు అన్నారు.పెండింగ్ లో ఉన్న సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల డైట్ బిల్లులు విడుదల చేయాలిని. ఎస్సీ, ఎస్టీ,బీసీ జనరల్ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కెజిబివిలలో చదువుకునే విద్యార్థుల డైట్ చార్జీలు జనవరి నుండి నేటివరకు విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల డైట్ చార్జీలు సకాలంలో అందక సంక్షేమ వసతి గృహాలలో వార్డెన్లు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం సాధ్యపడడం లేదన్నారు. నెలల తరబడి డైట్ ఛార్జీలు పెండింగ్లో ఉండడంతో గత్యంతరం లేక వార్డెన్లు అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల చివరికల్లా డైట్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచినప్పటికీ, సకాలంలో డైట్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం సాధ్యపడుదనీ, ప్రభుత్వ లక్ష్యం నెరవేరదనీ అన్నారు. విద్యార్థులు మెనూ పాటించడం లేదని వార్డెన్ లను అడిగితే డైట్ చార్జీలు సకాలంలో రావట్లేదని వాపోతున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో టాయిలెట్స్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. వర్షాకాలంలో విద్యార్థులకు డెంగ్యూ , మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వార్డెన్లు వసతి గృహాలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నవీన్ ప్రశాంత్ కిషన్ రాకేష్ శ్రీకాంత్ చరణ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులను ఆదుకునేందుకు అంకితభావంతో పనిచేస్తోంది

## మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

**తిరువూరు/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**
పాడి రైతులను ఆదుకునేందుకు అంకితభావంతో పనిచేస్తోందని మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. గురువారంతిరువూరు కస్టర్ పరిధిలోని లక్ష్మీపురం ఆఫీస్ నందు 2025బి2026 సంవత్సరానికి మొదటి విడత ధర వెత్యాసం 177 గ్రామాలు గాను కోటి 76 లక్షల రూపాయలను చెక్కులనుపంపిణీ చేసిన కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఈ సందర్భముగా గురువారం ఏర్పాటుచేసిన బోనస్ మీటింగ్ కార్యక్రమంలో చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ పి4 కార్యక్రమం స్ఫూర్తిగా, కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులను ఆదుకునేందుకు అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో, ప్రభుత్వ పథకంలో భాగంగా సరఫరా చేసే సెక్స్ సార్టెడ్ సెమెన్ డోస్ కు ధర రూ.150 కాగా, ఉమ్మడి కృష్ణా జిల్లా లో పాడి రైతులకు కేవలం రూ.50కి మాత్రమే అందించి, మిగిలిన రూ.100 సబ్సిడీ పై కృష్ణా మిల్క్ యూనియన్ భరిస్తుంది అని తెలిపారు. సీఎం పి4 కార్యక్రమ లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానమై ఉంటుంది. అలాగే ముఖ్యమంత్రి ప్రతిపాదించిన పశువుల హాస్టల్స్ ను అవనిగడ్డ పరిధిలోని పెదకళ్ళేపల్లి గ్రామంలో నందిగామ



పరిధిలోని మునగచెర్ల గ్రామంలో త్వరలోనే ప్రారంభిస్తునట్లు తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతుల ఆరోగ్య పరిరక్షణకు ఆశ్రం హాస్పిటల్, ఏలూరు, పిన్నమనేని సిద్ధార్థ స్పెషాలిటీ %ఠ% సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, చిన్న ఆవుటపల్లి వారితో భాగస్వామ్యంతో కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాడి రైతులకు తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సంకల్పించాము అని తెలిపారు. ప్రముఖ హాస్పిటల్స్ అయిన ఆశ్రమం హాస్పిటల్, ఏలూరు మరియు పిన్నమనేని సిద్ధార్థ స్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, చిన్న ఆవుటపల్లి నందు యూనియన్ పాడి రైతులకు రాయితీ ధరలకే వైద్య సేవలు పొందే అవకాశం కలుగనుంది. ఈ వైద్య సదుపాయాన్ని ఉమ్మడి కృష్ణా మరియు పశ్చిమ గోదావరి జిల్లా పాడి రైతులు వినియోగించుకొని తమ కుటుంబ ఆరోగ్యాన్ని



మెరుగుపరచుకోవాలని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ఆశ్రం హాస్పటల్ సీఈవో హనుమంతరావు గారు మరియు పిన్నమనేని హాస్పిటల్స్ సూపరింటెండెంట్ అనిల్ మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గం వారి కోరిక మేరకు కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు రాయితీ పై వైద్య సేవలు అందించటానికి అంగీకారం తెలిపాము అని, దీర్ఘకాలికంగా ఈ వైద్య సేవలను పాడి రైతులకు అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలవర్గ సభ్యులు బొట్టు రామచంద్రరావు , జిల్లా ట్రస్ట్ సభ్యులు ముక్కుమాల విజయలక్ష్మి , ఫీడ్ కమిటీ సభ్యులు సూరయ్య ,గద్దె రంగారావు , బోయపాటి సుశీల ,మేనేజర్ దిలీప్ , అసిస్టెంట్ మేనేజర్లు ప్రసాద్ ,అనుదీప్ , పరిసర ప్రాంత సంఘ అధ్యక్షులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్ లో కార్డన్ సెర్చ్

## 57 ద్విచక్ర వాహనాలు, 7 ఆటోలు,8 ట్రాక్టర్లు,2 బుల్డోజర్లు,1కారును సీజ్..







**హుజురాబాద్/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):** కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల ప్రకారం గురువారం తెల్లవారుజామున హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో హుజురాబాద్ టౌన్ ఏరియాలో గల మామిళ్ల వాడ లో కమ్యూనిటీ కాంటాక్ట్ “ అనే ప్రోగ్రాం ద్వారా ప్రజలతో పోలీస్ కాంటాక్ట్ మరియు భద్రత కలిగించే విషయంగా మామిండ్ల వాడలోని అనుమానితులను అనుమానిత ప్రదేశాలను చెక్ చేయడం జరిగింది.గంజాయి మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్ వాటిపై అవగాహన చేయడం జరిగింది.ఇట్టి చెకింగ్ లో పోలీసు వారు 57 ద్విచక్ర వాహనాలను,7 అటోలను, 8 ట్రాక్టర్లను , రెండు బులోరాలను ఒక కారును సీజ్ అయినది. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో డిసిపి వెంకటరమణ ,ఏసిపి హుజురాబాద్ మాధవి, హుజరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, రూరల్ సిఐ జమ్మికుంట టౌన్ ,జమ్మికుంట రూరల్ సిఐ, సబ్ డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు మరియు స్పెషల్ పార్టీ పోలీసులు మరియు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఇంటింటికి బీజేపీ... గ్రామాల అభివృద్ధి బీజేపీ తో సాధ్యం

**సత్తుపల్లి/ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు పిలుపుమేరకు మరియు ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచన మేరకు సత్తుపల్లి మండల అధ్యక్షుడు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో కొత్తూరు,కాకర్లపల్లి లో బూత్ అధ్యక్షులు రహంతుల్లా,లీలావతి అధ్యక్షతన కొత్తూరు, కాకర్లపల్లి గ్రామంలో మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపికేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కరపత్రాలు ప్రజలకు పంపిణీ. కార్యక్రమం లో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు ఇచ్చి ప్రజలకు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు గురించి తెలియజేస్తూ కొత్తూరు, కాకర్లపల్లీ గ్రామాలలో ఈ కార్యక్రమం గురించి మన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి గత 11 ఏళ్లలో ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి, మారుమూల పల్లెటూర్లు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని వివరించారు.



అదేవిధంగా పార్టీ కార్యకర్తలు కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వాళ్ళని చైతన్య పరచాలని రాబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రతి గ్రామాలలో వార్డ్ మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీ లుగా,జడ్పిటిసిలుగా పోటీ చేయాలనీ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా,



రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ ,, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మి నారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు రహంతుల్లా, సీనియర్ నాయకులు పమ్మి నరసింహారావు, వసంతరావు,కిషోర్,విష్ణు, జమలయ్య ,తులసిరామ్ ,లక్ష్మి,గ్రామ కార్యకర్తలు, నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులు మరింత ఆదరణ పొందేలా ఉండాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 7(జర్నలిస్ట్ వార్త):**మార్కెట్ లో డిమాండ్ కు అనుగుణంగా చేనేత ఉత్పత్తులను తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేనేతలకు సూచించారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాళోజీ సెంటర్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేనేత నడక ( హ్యాండ్లూమ్ వాక్) కార్యక్రమాన్ని నిర్వహించారు. చేనేత నడక ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో 800 మంది నేత కార్మికులు ఉన్నారని చేనేత రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీ కూడా ప్రభుత్వం చేసిందన్నారు. చేనేతను ప్రోత్సహించే విధంగా సలహాలు సూచనలు చేశారని తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేస్తున్న బెడ్ షీట్స్, టవల్స్, ఇతరత్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఇంకా ఏవైనా ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఇతర సంస్థలు స్కూల్స్, గురుకులాలు, హాస్పిటల్స్ ఉన్నాయి కాబట్టి వాటికి కూడా డైరెక్ట్ గా చేనేత ద్వారా అందించే వీలు ఉందా అనేది ఆలోచిస్తామన్నారు. చేనేత ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలకు సంబంధించిన టెస్కో స్టాల్స్ ను నెలకోసారి ఐడిఓసీలో పెట్టాలన్నారు. జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్నాయని అందరికీ తెలియజెప్పేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దాదాపుగా 500 మంది వరకు ప్రజలు కలెక్టరేట్ కు వస్తుంటారని, జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్న విషయం వారికి కూడా తెలియాలన్నారు. మార్కెట్ లో వేటికి మంచి ఆదరణ ఉందో వాటిని చేనేతలు ఉత్పత్తి చేయాలని సూచించారు. మార్కెట్లో వేటికి డిమాండ్ ఉందో వాటి గురించి చేనేత కార్మికులు తెలుసుకోవాలని కోరారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇచ్చేవిధంగా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా చేనేత సంబంధించిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యతను ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. చేనేత పై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# సీఎంతో మాట్లాడి గుడిసెవాసులకు పట్టాలు ఇప్పిస్తా

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు భరోసా

**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 7(జర్నలిస్ట్ వార్త):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పలివేల్పుల భగత్ సింగ్ నగర్ వాసులకు ఇండ్ల పట్టాలు ఇప్పిస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీలో సీపీఐ పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు కాలనీవాసులకు భరోసా ఇచ్చారు.గత 17 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు జాప్యం చేస్తున్నందున వారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, కార్యవర్గ సభ్యులు ఏదునూరి వెంకట్రాజ%శీ% ఆధ్వర్యంలో గురువారం హనుమకొండలోని హరిత హోటల్లో బసచేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కాలనీవాసులు కలవడం జరిగింది. న్యాయమైన కాలనీవాసుల సమస్యను సావధానంగా విన్న సాంబశివరావు చలించి పోయారు. అన్ని విధాలుగా అర్హులై ఉండి, పట్టాలు ఇవ్వడానికి ఎలాంటి ఆటంకం లేనప్పుడు, పైగా స్థానిక ఎమ్మెల్యే లు



అందరూ పట్టాల కోసం హామీలు ఇచ్చి ఉన్నప్పుడు ఇంకా ఎందుకు జాప్యం జరుగుతుందో తెలుసుకుంటానన్నారు. ఇప్పటివరకు అసలు పైస్థాయిలో ప్రభుత్వంగానీ, అధికారులు కానీ సమస్యను పెద్దగా పట్టించుకున్నట్టు లేదని, అసలు వారికి ఈ సమాచారం ఉందో లేదో కూడా తెలియట్లేదని అందువల్ల తాను ఇప్పుడు స్వయంగా ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి రాగానే వీలైతే కాలనీవాసుల ప్రతినిధి బృందంతో వెళ్లి కలుస్తానని అన్నారు. సమస్య పరిష్కారం అయ్యేదాకా వెంట పడతానని కూడా కాలనీవాసులకు భరోసా ఇచ్చారు.వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని మాట ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకి, రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుకు భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టెపాక రవి, మండల సహాయ కార్యదర్శి అలవాల రాజు, మహిళా సమాఖ్య నాయకురాలు జూకంటి పద్మ, నాయకులు వీరలక్ష్మి, కుమార్, మొగిలి, ప్రవర్ధన్, రమాదేవి, కిషన్, శ్రవణ్ కుమార్, నందిని, ప్రశాంత్ తదితరులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# యువత వారానికి ఒక్కసారైనా చేనేత వస్త్రాలు ధరించాలి: పవన్ కల్యాణ్

**ఆగస్టు7(జర్నలిస్ట్ వార్త):**
జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేత కార్మికులకు శుభవార్త చెప్పింది. చేనేత రంగానికి అండగా నిలుస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఇందులో భాగంగా చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ఆయన ప్రకటించారు.



గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, చేనేత కళ మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూర్చేలా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్ పథకంతో పాటు, చేనేత సొసైటీల నుంచి ఆప్కో కొనుగోలు చేసే వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ రాయితీ ఇవ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. దీనితో పాటు, కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి అన్ని విధాలుగా ఊతమిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. చేనేత వస్త్రాల వాడకాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపడతామని అన్నారు. రాష్ట్రంలోని యువత వారానికి ఒక్కరోజైనా చేనేత వస్త్రాలు ధరిస్తే, ఆ రంగంపై ఆధారపడిన వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. అసంఘటిత రంగాలలో కీలకమైన చేనేతను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

# వెట్టిచాకిరికీ గురవుతున్న వంట కార్మికులు

## ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం -సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 7 (జర్నలిస్ట్ వార్త):**
వెట్టి చాకిరీకి గురవుతున్న వంట కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ 2002 సంవత్సరం నుండి ప్రభుత్వ విద్యా సంస్థల్లో పౌష్టికాహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులురాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధుల కేటాయింపుతో మధ్యాహ్న భోజనం పథకం కొనసాగుతోందని,అప్పటి నుండి వంట కార్మికులకు ఒక వెయ్యి రూపాయలు మాత్రమే గౌరవ వేతనం అందించి కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నాయన్నారు. మరొక పక్క ప్రతి విద్యార్థికి పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని, కానీ పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వల్ల వంట కార్మికులు అప్పుల పాలై కనీస వేతనం 26వేల రూపాయలు నోచుకోక వెట్టి చాకిరికి గురవుతూ అప్పుల పాలవుతున్నారన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం రెండు వేల రూపాయలు పెంచి 3000 రూపాయలుగా నిర్ణయించి రెండు నెలలకు ఒకసారి, మూడు నెలలకు ఒకసారి డబ్బులు విడుదల చేసిందని, బిల్లులు సకాలంలో అందక వంట కార్మికులు అప్పులు




తీసుకువచ్చి ఇబ్బందులకు గురవుతున్నారని,మరోవైపు వంట పాత్రలు, కోడిగుడ్లు, గ్యాస్ సిలిండర్లు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పదివేల రూపాయలు గౌరవ వేతనం అందిస్తామని చెప్పి ఇప్పటికి అమలు చేయలేదని అన్నారు. వంట కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని,ప్రభుత్వమే వంట పాత్రలు, గ్యాస్ సిలిండర్లు, కోడిగుడ్లు సరఫరా చేసి కనీస వేతన చట్టాన్ని ప్రకారం 26 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్కార్యాలయంలో తమ సమస్యల పరిష్కారం వెంటనేపరిష్కరించాలని వంటకార్మికులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ధర్మల రామ్మూర్తి అధ్యక్ష వహించగా ఏఐటీయూసీ జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, గడ్డం లలిత, ఇందిరా, రమాదేవి, ఒల్లాల లక్ష్మి, మునిగాల బిక్షపతి, రాజేశ్వరి, విజయ, జనగామ లక్ష్మి, కమల,అమృత,వనమాల, జక్కుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.